నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

గురువారం 2 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 2, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES

# ధర్మపురి ప్రగతిసిరి

## తొమ్మిదిన్నరేండ్లలో ₹1700 కోట్లకుపైగా నిధులతో అభివృద్ధి

- సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి, మంత్రి ఈశ్వర్ కృషితో తిరిగిన దశ
- మారిన నియోజకవర్గ రూపురేఖలు
- పల్లెపల్లెనా ప్రగతి పరుగులు.. ఇంటింటికీ సంక్షేమ ఫలాలు
- ₹247.86 కోట్లతో ఎత్తిపోతల పథకాల నిర్మాణం
- నృసింహుడి క్షేత్రానికి మహర్దశ
- ₹141కోట్లతో టెంపుల్ సిటీగా మార్పు
- నియోజకవర్గ ప్రజల హర్షం

..మధ్యపేజీలో




## స్వరాష్ట్ర ఫలం.. నవశకం

ధర్మపురి దశ తిరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రగతి పరవళ్లు తొక్కింది. నాటి సమైక్య రాష్ట్రంలో పూర్తిగా నిరాధారణకు గురై వెనుకబడిన ఈ ప్రాంతం, నేడు స్వరాష్ట్రంలో సిరిపురిగా మారింది. ప్రగతి ప్రదాత కేసీఆర్ సహకారం, మంత్రి ఈశ్వర్ కృషితో గడిచిన తొమ్మిదిన్నరేండ్లలోనే రూపురేఖలన్నీ మార్చుకొని ప్రగతికి చిహ్నంగా నిలుస్తున్నది. ఏకంగా ₹1700కోట్ల నిధులతో ప్రతి మూలన అభివృద్ధి ముద్రలు వేసుకొని సరికొత్తగా కనిపిస్తున్నది. ప్రధానంగా చెరువుల మరమ్మతు, చెక్‌డ్యాంలు, ₹247.86 కోట్లతో ఎత్తిపోతల పథకాల నిర్మాణంతో నీటి లభ్యత పెంచుకొని వ్యవసాయకంగా ఎంతో పురోగతి సాధించింది. ఇంకా నృసింహుడు కొలువైన ధర్మపురి క్షేత్రం ₹141కోట్లతో టెంపుల్‌సిటీగా మారుతుండగా, నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

**- జగిత్యాల, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ)**



ధర్మపురి జూనియర్ కళాశాల మైదానంలో సీఎం కేసీఆర్ సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి ఈశ్వర్

# నేడు ధర్మపురికి సీఎం కేసీఆర్

- ప్రజా ఆశీర్వాద సభకు రాక
- లక్ష మంది ప్రజలు వచ్చే అవకాశం
- పూర్తయిన ఏర్పాట్లు
- వాహనాల పార్కింగ్ కోసం స్థలాల కేటాయింపు
- పరిశీలించిన మంత్రి కొప్పుల ఈశ్వర్
- నియోజకవర్గ నలుమూలల నుంచీ తరలిరావాలని పిలుపు

..మధ్యపేజీలో

సిద్ధమవుతున్న వేదిక



ప్రగతి రథ సారథి, బీఆర్‌ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ధర్మపురి ప్రజాఆశీర్వాద సభకు సర్వం సిద్ధమైంది. గురువారం సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వేదికగా సభ నిర్వహించనుండగా, పార్టీ నాయకత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి దాదాపు లక్ష మంది హాజరయ్యే అవకాశం కనిపిస్తుండగా, బుధవారం ఏర్పాట్లను మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.

**- ధర్మపురి, నవంబర్1**

# ఎంపీ అర్వింద్‌తో పైసా పాయిదా ఉన్నదా..?

- ఆయనకు పని చేతకాదు.. మర్యాద అసలే తెల్వదు
- ప్రెస్‌మీట్లు పెట్టి వాళ్లను వీళ్లను తిట్టుడు తప్ప ఏమైనా చేసిండా..?
- గెలిచిన తర్వాత ఇప్పటివరకు ఒక్క ఊరుకు రాలేదు
- ఇప్పటికైనా మేల్కోండి • నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశా
- మరోకసారి ఆశీర్వదించండి • జగిత్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ • 39 వార్డులో ఇంటింటి ప్రచారం

.. 11లో



జగిత్యాల పట్టణంలోని 39వ వార్డులో ఇంటింటా ప్రచారం చేస్తున్న జగిత్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్

## కాపాడే కేసీఆర్ కావాలో.. సున్నం పెట్టే కాంగ్రెస్ కావాలో..

- ప్రజలారా మీరే ఆలోచించండి
- కాంగ్రెస్, బీజేపీని నమ్మితే అరిగోసే
- చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- గంగాధర మండలంలో ఇంటింటా ప్రచారం
- స్వాగతం పలికిన మహిళలు, గ్రామస్తులు

.. 11లో

# అప్పుడు పనులు చేయనోళ్లు ఇప్పుడు చేస్తరా..?

## ప్రతిపక్షాలవి ఝూటా మాటలు

- వాళ్ల హామీలన్నీ నీటి మూటలే • బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం, సమగ్రాభివృద్ధి
- కోరుట్ల అభ్యర్థి డా. సంజయ్ కల్వకుంట్ల • మెట్‌పల్లిలో ప్రచారం.. పార్టీలో చేరిన యువకులు • కోరుట్లలోనూ 200 మంది నాయకుల రాక
- ఆహ్వానించిన అభ్యర్థి సంజయ్, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



మెట్‌పల్లి : బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులతో నినాదాలు చేస్తున్న కోరుట్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్

.. 11లో